## నవంబర్ 1 నుండి అమరవీరుల వర్ధంతి సభలు

### న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** భూమి, భుక్తి,ఈ దేశ విముక్తి కోసం అనేక పోరాటాలు చేసి తమ విలువైన ప్రాణాలను దేశ ప్రజలకు అర్పించిన ఎంతోమంది అమర వీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవటం కొరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుంచి 9 వరకు వర్ధంతి సభలు నిర్వహించాలని పిలుపుచ్చింది. అందులో భాగంగానే ఖమ్మం జిల్లా వ్యాపితంగా గ్రామ గ్రామాన వర్ధంతి సభలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయుధాన్ని చేతబట్టి సాయుధంగా ముందు నడిచి శత్రువు తుపాకీ తూటాలకు గుండెను ఏదురొడ్డి నిలిచి తమ నెత్తురు తో ఎర్రజెండా కు మరింత ఎరుపునద్దినోళ్లని స్మరించుకుంటూ వారి ఆశయ సాధాన కోసం ప్రతి సంవత్సర వర్ధంతి సభలు జరపాలని పిలుపునిచ్చారు.

## 39 సంవత్సరాల ప్రస్థానం
## డిసిసి అధ్యక్ష పదవి దక్కేనా?



**కామారెడ్డి, రాజముద్ర న్యూస్:** పదిహేడు సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా చేరి యువజన విభాగం నుండి మొదలుకొని మండల అధ్యక్షుడిగా యువజన విభాగంలో టౌన్ ప్రెసిడెంట్ గా, పార్టీ తనకు అప్పజెప్పిన ప్రతి పనిని సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ పెద్దల మాటకు కట్టుబడి పార్టీ ఆదేశానుసారం ప్రతి ఎన్నికలో తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ అభ్యర్థులు గెలుపు కోసం పని చేసిన వ్యక్తి పండ్ల రాజు. ప్రస్తుత రాజకీయ నాయకులను చూస్తే సొంత ప్రయోజనాల కోసం ఆస్తులు కూడబెట్టుకోవడమే పనిగా రాజకీయ పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో 39 సంవత్సరాలు గా, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పెద్దలు చెప్పిన మాటకు కట్టుబడి పార్టీ లైను దాటకుండా పార్టీ ఆదేశానసరం పనిచేస్తూ పార్టీలోనే కొనసాగుతుండడం పండ్ల రాజుకే చెల్లింది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి , కొనిజేటి రోశయ్య ల కాలంలో సైతం కార్యకర్తగా పార్టీలో పని చేసిన అనుభవం తనది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వంలో లేకపోయినప్పటికీ సైతం కాంగ్రెస్ పార్టీని వదలని వ్యక్తి. పార్టీలు మారినోళ్లు అందరం ఎక్కుతున్న ఈ రోజుల్లో ఎన్ని కష్టాలు వచ్చినా మాతృపార్టీని వదలకుండా ఉన్నటువంటి ఇట్లాంటి నాయకులను గుర్తించి డిసిసి అధ్యక్ష పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుంటుందని కార్యకర్తలు, ప్రజలు ఆశిస్తున్నారు. లేనియెడల నిరాశకు లోనవడం కాయంగా కనిపిస్తుంది. తాను చేసిన సేవలను గుర్తించి పార్టీ కామారెడ్డి జిల్లా టౌన్ ప్రెసిడెంట్ పదవిని ఇస్తే సమర్థవంతంగా నిర్వహించాన ని,అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి (డిసిసి) తనకు ఇస్తే, జిల్లాలోని ఎమ్మెల్యేలను అందరినీ కలుపుకుంటూ పెద్దల మాటకు కట్టుబడి అన్ని తరాల నాయకులను కలుపుకుంటూ రానున్న రోజుల్లో ఏ ఎన్నికలైనా సరే కాంగ్రెస్ పార్టీని గెలుపు బాటలో నిలుపుతానని తనను కలిసిన రాజముద్ర ప్రతినిధితో చెప్పుకొచ్చాడు పండ్ల రాజు.



## ఎస్టి జాబితాలో నుండి లంబడీలను తొలగించాలి

### ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ

**వాజేడు, రాజముద్ర న్యూస్:** నవంబర్ 3 న ఆదివాసి జయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటిడిఏ ముట్టడికి పేరూరులో ఆదివాసీలకు కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ... 1976లో అక్రమ మార్గంలో ఉన్న లంబాడిలను ఎస్టి జాబితాలో కలపటం వలన ఆదిమ తెగలకు తీరని అన్యాయం జరుగుతుందని,సుప్రీంకోర్టు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన నోటీసులకు నాలుగు వారాలు గడువు ఇచ్చిన ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం మౌనం పాటించడం సరైన పద్ధతి కాదని మండలించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో అస్తిత్వ ప్రమాదంలో ఉన్న 9 ఆదివాసి తెగల మనుగడను కాపాడుటకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు పాయం జానకిరమణ, జెఏసి జిల్లా నాయకులు దబ్బకట్ల సుమన్, గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,ప్రధాన కార్యదర్శి చింత మోహన్,ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చన్న.తుడుందెబ్బ తొర్రెం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## నిండా ముంచిన మొంథా తుఫాన్

### సుమారుగా 9 వేల ఎకరాల్లో వరి పంట నష్టం

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** రైతులను ప్రకృతి పగపట్టి నిలువునా ముంచుతోంది.ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేసి విలయ తాండవం సృష్టిస్తుంది.వ్యవసాయాన్నే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న రైతుల పై మొంథా తుఫాన్ గుదిబండలా మారి రైతులను ఏడిపిస్తుంది.తెలంగాణలో మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాలేరు నియోజకవర్గంలో రైతులు సాగు చేసిన పంటలు చాలా వరకు నేలమట్టం అయ్యాయి.పంట పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి,పంటలను సాగు చేస్తుంటే అకాల వర్షం రైతులను అతలాకుతలం చేస్తోంది.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి కురుస్తున్న వర్షం వరి కోత దశకు వచ్చిన వీడటం లేదు.ఏదో ఒక రూపంలో వర్షం వెంటాడుతూనే ఉంది.చాలా ప్రాంతాల్లో వరి పైరు కోతకు సిద్ధమైంది.తుఫాన్ తాకిడి ఈదురు గాలులకు వరిపంట నేలకు ఒరిగింది.ఏపుగా పెరిగిన వరి పొలాలు గాలికి కదిలి వడ్లు రాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొత్తంగా ప్రకృతి ఈ ఏడాది రైకులకు తీవ్ర నష్టం వాటిల్లింది.వరుసగా అతివృష్టితో,అనావృష్టితో పంటలు దెబ్బతింటూనే ఉన్నాయి.నేలకొండపల్లి మండలంలో సాగు చేసిన పంటల్లో మొత్తం 33,000 ఎకరాల్లో వరి 28,600 ఎకరాలు,చెరుకు 400 ఎకరాలు,పత్తి 4,600 ఎకరాలు,మిర్చి 150 ఎకరాలు,కంది ఎనిమిది ఎకరాలు విస్తీర్ణ పరంగా ఉన్నాయి.కాగా వ్యవసాయమే ప్రధాన వృత్తిగా పంట సాగు చేసుకుంటూ జీవిస్తున్న రైతుల నడ్డి విరిచేలా మొంథా తుఫాన్ తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.మండల వ్యాప్తంగా సుమారుగా 9 వేల ఎకరాల్లో వరి పంట నేలకొరిగి దెబ్బతిని రైతులకి నష్టాన్ని కలిగించిందని ప్రాథమిక అంచనా గా స్థానిక ఏఓ రాధ తెలిపారు.





# పీర్జాదిగూడ నగర సిగలో
# మరో మినీ ట్యాంక్ బండ్

### మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

- పర్వతాపూర్ పోచమ్మ కుంట చెరువు కట్ట మరో మినీ ట్యాంక్ బండ్ గా రూపు దిద్దుకుంటుంది
- సుమారు ఒక కోటి 33 లక్షల హెచ్ఎండిఏ నిధులతో ఫుట్ పాత్ లు, అందమైన పూల మొక్కలతో బ్యూటిఫికేషన్
- అధికారులతో కలిసి పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్
- అభివృద్ధికి పట్టం కడుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** పీర్జాదిగూడ నగరాభివృద్ధిలో భాగంగా పర్వతాపూర్ పోచమ్మ కుంట చెరువు కట్టపై ఇప్పటికే అత్యంత ప్రతిష్టాత్మకంగా నాణ్యతతో కూడిన సిసి రోడ్డును నిర్మించామని, అదేవిధంగా చెరువు కట్టకు రెండు వైపులా ఫుట్ పాత్ లు, అందమైన పూల మొక్కలతో బ్యూటిఫికేషన్ ప్రారంభించనున్నట్లు పీర్జాదిగూడ నగర మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం అధికారులతో కలిసి చెరువుకట్టపై చేయవలసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... పర్వతాపూర్ పరిధిలోని పోచమ్మ కుంట చెరువు కట్ట అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. చెరువును పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు హెచ్ఎండిఏ నిధుల ద్వారా సుమారు ఒక కోటి 33 లక్షల రూపాయలతో ఫుట్‌పాత్ నిర్మాణం, పూల మొక్కలతో బ్యూటిఫికేషన్, లైటింగ్ సదుపాయాలు, పచ్చదనంతో కూడిన అలంకరణ వంటి పలు పనులు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ అభివృద్ధి ప్రాజెక్ట్‌ను స్వయంగా పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ, "పర్వతాపూర్ చెరువు కట్ట ప్రాంతం ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైంది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో కొత్త అందాలు సంతరించుకోబోతోందన్నారు. పోచమ్మ కుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని" తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చెరువు కట్ట వెంబడి అందమైన ఫుట్‌పాత్‌లు, పూల మొక్కలతో ల్యాండ్‌స్కేప్ గార్డెన్‌లు, సుందరమైన లైటింగ్ ఏర్పాట్లు ఉంటాయని ఆయన తెలిపారు. ప్రజల విహార యాత్రకు, పిల్లలకు వినోదానికి, వాకింగ్‌కు, జాగింగ్‌కు ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. "పీర్జాదిగూడ నగర అభివృద్ధి క్రమంలో చెరువుల సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. చెరువు కట్ట పనులు పూర్తయ్యాక ఈ ప్రాంతం ఒక సుందరమైన వాకింగ్ జోన్‌గా మారుతుంది. ప్రభుత్వానికి, హెచ్ఎండిఏ అధికారులకు ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానికులు చెరువు అభివృద్ధి పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, "చెరువు కట్ట పునరుద్ధరణతో పర్వతాపూర్ ప్రాంతానికి కొత్త అందం తేవడమే కాకుండా, పర్యావరణానికి మేలుచేస్తుంది" అని అభిప్రాయపడ్డారు.

## అభివృద్ధికి పట్టం కడుతున్న
## కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ మేయర్ అమర్ సింగ్

- పీర్జాదిగూడ నగర 4వ డివిజన్ లో సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక నాయకులు యాసారం మహేష్, బొడిగె కృష్ణ గౌడ్



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి పట్టం కడుతుందని నగర మాజీ మేయర్ అమర్ సింగ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం నగర పరిధిలోని 4వ డివిజన్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం మాజీ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాసారం మహేష్, బొడిగె కృష్ణ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నగర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పీర్జాదిగూడ నగరంలోని ప్రతి డివిజన్‌లోనూ రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, కాలనీ అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తి చేస్తాం" అని పేర్కొన్నారు.మాజీ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజల అవసరాలు తెలుసుకుని తక్షణమే పరిష్కారం చూపడం మన బాధ్యత అని అన్నారు. సీసీ రోడ్లతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కూడా మెరుగుపరచడమే లక్ష్యం" అని తెలిపారు. స్థానిక ప్రజలు నాయకుల నిబద్ధతను ప్రశంసిస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాసారం మహేష్, కృష్ణ గౌడ్, బండి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అజయ్ రెడ్డి, స్థానిక కాలనీ సభ్యులు పాల్గొన్నారు.





## సన్నబియ్యం సరఫరా
## సజావుగా జరగాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం ముత్తగూ డెంలో ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపు లకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కల క్టర్, ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాల కు సంబంధించి బియ్యం పంపిణీ కి స్థానిక నర్తకి థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఏ పాయింట్ ను ముత్తగూడెం కు తరలిం చి, బుధవారం ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ చిట్టిగిద్ద గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా బక్కని రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చేవెళ్ల జయపాల్ రెడ్డి, అయ్యగాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బ్యాగరీ అనంతయ్య, కార్యదర్శులుగా మర్మారి రమేష్, తరుణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా దాసరి సందీప్, అధికార ప్రతినిధిగా అయ్యగాల నవీన్, యువజన విభాగం అధ్యక్షుల దాసరి ప్రదీప్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బక్కని శ్రీకాంత్, బిసి సెల్ అధ్యక్షులుగా ప్రశాంత్, మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఆసిఫ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్, నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా కార్యాచరణ ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సిల్వరీ గోవర్ధన్ ,విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం మండల నాయకులు శేఖర్, రాము తదితరులు పాల్గొనడం జరిగింది.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**సూర్యాపేట:రాజముద్ర న్యూస్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో అంజనాపూరి కాలనీలోని రామాలయంలో బుధవారం ధర్మశాస్త్ర అన్న ప్రసాద వితరణ సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలాదరణ స్వాములతో పాటు అన్ని మాలాదరణ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతకుముందు గణపతి,సుబ్రహ్మణ్యస్వామి, హరిహరపుత్ర అయ్యప్ప స్వామికు దుర్గా ప్రసాద్ గురు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు కొడిదల బిక్షపతి,పోకల విక్రం,సింగం నరేష్ , కలకోట్ల సంజీవ స్వాములు మాట్లాడుతూ ప్రతి బుధవారం రామాలయంలో అన్ని మాలాదరణ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలాదరణ స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు.అన్న ప్రసాద ఇతరులకు సహకరించే దాతలు రామాలయంలో సంప్రదించాలని కోరారు.ఉదయం నుండి భారీ వర్షం కురుస్తున్న తాము ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణకు హాజరైన అన్ని మాలాదరణ స్వాములకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి పాల్గొన్నారు.

